# SEMESTER 2 EXAMINATION

# SPECIMEN QUESTION PAPER

# TELUGU (SECOND LANGUAGE)

*Maximum Marks: 40*

*Time allowed: One and a half hours*

*You will not be allowed to write during the first 10 minutes.*

*This time is to be spent in reading the question paper.*

***SECTION A is compulsory.***

***SECTION B** – Answer questions from **any two books** that you have studied.*

*The intended marks for questions or parts of questions are given in brackets [ ].*

## SECTION A

**Question 1**

Write a short composition in **Telugu** of approximately **200** words on any **one** of the following topics : [12]

ఈ క్రింది విషయములలో ఏదైనా ఒక దానిని గూర్చి సుమారు **200** పదములలో తెలుగులో ఒక సంక్షిప్త వ్యాసమును వ్రాయుము:

(i) "చారిత్రాత్మక కట్టడాలు దేశ సంస్కృతికి ప్రతిబింబాలు". అటువంటి ఏదైనా ఒక చారిత్రాత్మక కట్టడం గురించి, దాని పుట్టుపూర్వోత్తరాలు, ప్రభుత్వం వాటి సంరక్షణకై తీసుకుంటున్న చర్యలు మొదలగు విషయములను వివరిస్తూ చక్కని వ్యాసమును వ్రాయుము.

(ii) "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అన్నారు పెద్దలు. మనము ఆహారాన్ని ఎన్నో సందర్భాలలో వృధా చేస్తున్నాము. అలా ఆహారాన్ని వృధా చేయకుండా అన్నార్తులకు దానిని అందిస్తే వాళ్ళ ఆకలిని మనం తీర్చిన వాళ్ళం అవుతాము. ఈ విషయాన్ని గూర్చి వివరిస్తూ ఒక చక్కని వ్యాసమును వ్రాయుము.

(iii) "దేశభక్తి" అనే భావనను విద్యార్థులకు పాఠశాలలో ఏయే కార్యక్రమాల ద్వారా పెంపొందింపజేయవచ్చునో తెలుపుతూ వ్యాసము వ్రాయుము.

(iv) "మెరిసేదంతా బంగారం కాదు". (All the glitters are not gold) అనే సామెత ఆధారంగా కథను వ్రాయుము.

(v) ఈ క్రింది చిత్రమును (Picture) బాగుగా పరిశీలించి, ఆ చిత్రములోని విషయమును గూర్చి గాని, అది చెప్పే కథను గాని వర్ణింపుము :-



**Question 2**

Write a letter in **Telugu** in approximately 120 words on any **one** of the topics given below : [8]

ఈ క్రింది విషయములలో ఏదైనా ఒక దానిని గూర్చి సుమారు 120 పదములలో తెలుగులో ఒక లేఖను వ్రాయుము :

(i) కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణంలో దాని బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి నీ ఆప్త మిత్రునకు లేఖను వ్రాయుము.

(లేదా)

(ii) మీ ప్రాంతంలో మురుగు నీరు నిలువ ఉండి పోవడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి, ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. అందువలన ఈ సమస్యను పరిష్కరించమని కోరుతూ మునిసిపల్ కమీషనరుకు లేఖను వ్రాయుము.

## SECTION B

*(Answer questions from **any of the two books** that you have studied.)*

### పద్య కదంబము (పద్య భాగము)

### PADYA KADAMBAMU (POETRY)

**Question 3**

Answer the following questions in Telugu:

ఈ క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము:

(i) పారిజాత పుష్పము యొక్క గొప్ప తనము ఏమిటి? [2]

(ii) అసమర్థులైన రాజుల గురించి కవి ఏమని చెబుతున్నాడు? [2]

(iii) రైతు ఆతిథ్యము ఎలా ఉంటుంది? [3]

(iv) రాజ్యంలోని ఏయే అపశకునాలను గురించి విభీషణుడు చెబుతున్నాడు? [3]

## గద్య కదంబము (గద్య భాగము)

## GADYA KADAMBAMU (PROSE)

**Question 4**

Answer the following questions in Telugu :

ఈ క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము:

(i) సుందరమ్మ చేతికున్న రాళ్ల ఉంగరాన్ని చూసి రత్తమ్మ తన మనసులో ఏమనుకుంది? [2]

(ii) నరసయ్యమామ వారశూలను గురించి అడగగానే రచయిత తనలోతాను ఏమనుకున్నాడు? [2]

(iii) హైందవ నాగరికతకు, పాశ్చాత్య నాగరికతకు మధ్యగల భేదమేమిటి? [3]

(iv) చీమ ఎందుకు తెల్లబోయింది? [3]

## గణపతి - చిలకమర్తి లక్ష్మీ నరసింహం (నవల)

## GANAPATHI – CHILAKAMARTHI LAKSHMI NARASIMHAM (NOVEL)

**Question 5**

Answer the following questions in Telugu :

ఈ క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము:

(i) కోడి మరణించగా గణపతి ఏ విధంగా బాధపడెను? [2]

(ii) గణపతి మేనత్త, మేనమామ ఎందుకని గణపతిని పిల్లనెత్తుకొమ్మను మాటమానిరి? [2]

(iii) గణపతి చేసిన పిల్లి హత్యాదోషం పోవుటకు మహాదేవశాస్త్రి చేసిన ఉపదేశమేది? అందుకు అనుగుణంగా జరిగినదా ? [3]

(iv) గణపతి వంట బ్రాహ్మణుడిగా పని చేసిన హాస్య సంఘటనను వివరించండి? [3]

విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు - సి.యస్. రావు (నాటకము)

**VISHNUSHARMA ENGLISHCHADUVU – C.S. RAO (DRAMA)**

**Question 6**

Answer the following questions in Telugu :

ఈ క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :

(i) 'సాహితీ జైత్రయాత్ర' ఎక్కడ నుండి ప్రారంభమై ఎక్కడి వరకు కొనసాగుతుందని విశ్వనాథ సత్యనారాయణ అన్నారు? [2]

(ii) విష్ణుశర్మ, తిక్కన ఇద్దరూ విశ్వనాథ సత్యనారాయణను ఏమని దీవించారు? [2]

(iii) కాలేజీ పిల్లలు చేసిన అల్లరిని విష్ణుశర్మగారు ఏ విధంగా నియంత్రించారు ? [3]

(iv) గుంటూరు సభ గురించి తిక్కనగారు ఏమని చెప్పారు? [3]